కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరంట్ కోతలే

- లెనిన్ నగర్ సమావేశంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

బడంగ్‌పేట, నవంబర్ 4 : కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కరంటు కోతలు తప్పవని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకు మాయ మాటలు చెప్పడానికి వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే ధరల భారం మోపి నడ్డి విరుస్తారని పేర్కొన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్, పేద ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద 3 లక్షలు ఇస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపిందని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని, ఇది ప్రజలు గమనించాలని కోరారు. గతంలో లెనిన్ నగర్ వర్షాకాలంలో వరదలతో అల్లాడి పోయేదని, వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ప్రత్యేక ట్రంక్ లైన్లు ఏర్పాటు చేసి వరద నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, కార్పొరేటర్లు బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, నర్సింహ, మల్లేశ్ ముదిరాజ్, లావణ్య బీరప్ప, భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కామేశ్ రెడ్డి, భూపేశ్ గౌడ్, శ్రీను నాయక్, రవినాయక్, జంగయ్య గౌడ్, కృష్ణ, జోజి, రాము ఉన్నారు.

లాయర్లందరికీ ఆరోగ్యకార్డులు అందిస్తాం

- మంత్రి కేటీ రామారావు హామీ
- రక్షణ చట్టాన్ని రూపొందించాలని మంత్రికి వినతిపత్రం

నాంపల్లి కోర్టులు, నవంబర్ 4(నమస్తే తెలంగాణ): వకీళ్లందరికీ ఆరోగ్యకార్డులు అందిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. శనివారం చలో జలవిహార్ పేరిట న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళన సభకు హాజరైన సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు జి.జితేందర్‌రెడ్డి మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నికల అనంతరం, రక్షణ చట్టం రూపొందిస్తామని ప్రకటించారు. తెలంగాణ బార్ కౌన్సిల్‌లో 45 వేల మంది న్యాయవాదులు ప్రాక్టీస్ చేస్తున్నారని, వారందరికీ ఆరోగ్య కార్డులు అందించాలని మంత్రికి అందించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో న్యాయవాదులపై దాడులు, హత్యలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ న్యాయవాదుల రక్షణ చట్టం అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విన్నవించారు. మూడేండ్ల లోపు ప్రాక్టీసు చేస్తున్న జూనియర్లకు ఉపకార వేతనం ఇవ్వాలని కోరారు. న్యాయవాదుల సంక్షేమ నిధికి మరింత బడ్జెట్‌ను కేటాయించాలని విన్నవించారు. నెక్లెస్ రోడ్డులోని జల విహార్‌లో ఏర్పాటైన సమావేశానికి అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొని బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు.

వరవరరావుకు సరోజినీదేవిలో కంటి ఆపరేషన్

మెహిదీపట్నం నవంబర్ 4: విప్లవ రచయితల సంఘం నాయకుడు వరవరరావు(83)కు మెహిదీపట్నం సరోజినీదేవి కంటి ఆస్పత్రిలో శనివారం డాక్టర్లు కంటి ఆపరేషన్ నిర్వహించారు. బెయిల్‌పై బయట ఉన్న వరవరరావుకు కంటిలో శుక్లం ఏర్పడటంతో శుక్రవారం డాక్టర్లు పలు పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం నేతృత్వంలో వైద్యుల బృందం శనివారం ఆపరేషన్ నిర్వహించి కంటి శుక్లం తొలగించారు. అనంతరం, ఆయనను డిశ్చార్జి చేసినట్లు సూపరింటెండెంట్ డాక్టర్ రాజలింగం తెలిపారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్ రాజలింగం చెప్పారు.

ఏఐపై ఓయూలో వర్క్‌షాప్

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 4: ఉస్మానియా యూనివర్సిటీ హ్యూమన్ కేపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ), ఐఐటీ ఖరగ్‌పూర్ పూర్వ విద్యార్థుల సంఘం హైదరాబాద్ చాప్టర్ సంయుక్తంగా 'ఇండస్ట్రియల్ అప్లికేషన్స్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ / మెషిన్ లెర్నింగ్' అనే అంశంపై ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. హెచ్‌సీడీసీ ఈ – క్లాస్‌రూంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ నాగరాజు గుండాల, సైఫ్రన్ కో ఫౌండర్ తబిష్ ఇమామ్, అగనిత టెక్నాలజీస్ ప్రసాద్ చోడవరపు, ఐడీఆర్‌బీటీ ప్రొఫెసర్ డాక్టర్ వీఎన్ శాస్త్రి, పాల్ కుల్‌శ్రేస్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) యుగంలో విద్యార్థులు ఏఐ నైపుణ్యాలను నేర్చుకోవాలని అన్నారు.

కాంటినెంటల్ హాస్పిటల్‌కు అవార్డు

జూబ్లీహిల్స్, నవంబర్4 : డాక్టర్ గురు ఎన్. రెడ్డి ఆధ్వర్యంలో పదేండ్లుగా తెలుగు రాష్ట్రాలలో అత్యుత్తమ వైద్య సేవలందిస్తున్న కాంటినెంటల్ హాస్పిటల్‌కు బెస్ట్ పేషెంట్ సెంట్రిక్ రీజినల్ హాస్పిటల్ అవార్డు దక్కింది. ముంబయ్‌లో జరిగిన ఐడబ్ల్యూహెచ్ పేషెంట్ ఫస్ట్ సమ్మిట్ అవార్డ్స్‌లో భాగంగా 2023 సంవత్సరానికి ఈ అవార్డు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనలకు అనుగుణంగా.. క్యూఐ నియమాలను పాటిస్తూ భారతదేశపు ఫస్ట్ లెవల్ 3 గోల్డ్ స్టాండర్డ్స్ పొందిన మెదటి హాస్పిటల్ కాంటినెంటల్ హాస్పటల్ వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సంక్షేమాన్ని అందిపుచ్చుకుంటున్నారు

డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్



మల్లేశ్ యాదవ్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, నవంబర్ 4: నియోజకవర్గ పరిధిలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందించామని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు. తమ ప్రచార పాదయాత్రకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆదరిస్తున్నారని తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచార పాదయాత్రలో భాగంగా సీతాఫల్‌మండి డివిజన్‌లోన్ని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్పొరేటర్లు, పద్మారావు తనయులు సైతం ప్రచారం చేశారు. పలు పార్టీల సీనియర్ నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

నేడు ఐఏయూ 50 కేఎం ప్రపంచ ఛాంపియన్‌షిప్

అమీర్‌పేట్, నవంబర్ 4: భారతదేశంలో తొలిసారిగా నిర్వహించే ఐఏయూ 50 కేఎం ప్రపంచ ఛాంపియన్‌షిప్ 2023 ఏజెస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ 2023 పేర్లతో జరుగనున్న రెండు మెగా క్రీడా ఈవెంట్లకు నగరం ఆతిథ్యమిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం అమీర్‌పేట్‌లోని హోటల్ గ్రీన్ పార్క్‌లో జరిగిన సమావేశంలో నిర్వాహకులు వెల్లడించారు. ఇంటర్నేషనల్ అసోసియేషన్‌ఆఫ్ అల్ట్రా రన్నర్ (ఐఏయూ) అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) సహకారంతో ఎస్‌ఈబీ స్పోర్ట్స్ నిర్వహించే ఐఏయూ 50 కేఎం ప్రపంచ ఛాంపియన్‌షిప్ 2023లో అమెరికా, జర్మనీ, స్పెయిన్, దక్షిణాఫ్రికా, క్రొయేషియా, జపాన్, తైపీ, ఆస్ట్రేలియా, గ్రేట్ బ్రిటన్, భారత్ సహా 22 దేశాలకు చెందిన 150 మందికి పైగా క్రీడాకారులు ఈ ఈవెంట్‌లో పాల్గొంటున్నారు. ఎస్‌ఈబీ స్పోర్ట్స్ నిర్వహించే ఏజెస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ 2023లో 21.1కే (హాఫ్ మారథాన్), 10కే, 5కే అనే మూడు కేటగిరీలున్నాయి. ఏజెస్ ఫెడరల్ బ్రాండ్ అంబాసిడర్ సచిన్ టెండూల్కర్ అన్ని కేటగిరీ రేసులను ఆదివారం ఉదయం 7 గంటలకు జెండా ఊపి ప్రారంభించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

హైదరాబాద్‌లో లెక్కో కుచీనా..

జూబ్లీహిల్స్, నవంబర్4: ఇటాలియన్ మోడల్‌లో మాడ్యులర్ కిచెన్‌లు, వార్డ్ రోబ్‌లకు నిలయమైన లెక్కో కుచీన నాగోల్‌లో మరో షో రూంను ప్రారంభించింది. భిన్న సంస్కృతులకు నెలవైన భారత్‌లో ఇటాలియన్ డిజైన్‌లను అందుబాటులోకి తేవడం ద్వారా గృహ యజమానులకు సరికొత్త సంతృప్తిని అందించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. నాగోల్ సౌభాగ్య నగర్‌లోని కేఎఫ్‌సీ ఎదురుగా ఈ నూతన షోరూమ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
I.A.No.173 OF 2023 IN O.S.No. 64 OF 2023

BETWEEN:
SRINIVASAN ASHOK KUMAR and another ...Petitioners/Plaintiffs
AND
B. SHANKAR and others ...Respondents/Defendants

TO,
R2. KOLTUR ANIL RAJ KUMAR, S/o. Koltur Santosh, aged about 36 years, Occ: Business, R/o.H.No.18-2-474/7/4, Mudhiraj Nagar, Falaknuma, Charminar, Hyderabad-500053.
R3. JOEL DHINAKARAN, S/o. S. Chella Durai, A/a: 52 years, Occ: Business, R/o.Flat No.301, Sri Manu Apartments, Brindavan Colony, Dr. A.S. Rao Nagar, Kapra, ECIL post, Hyderabad-500062.

NOTICE
Please take notice that the Plaintiffs herein had filed the above suit for recovery of money and damages against Respondents before the Hon'ble I Additional District Judge, Medchal- Malkajgiri District at Malkajgiri with respect to Suit Schedule Properties and the same is posted on 21.11.2023 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 21.11.2023 at 10:30 A.M. either personally or through authorized person of law or otherwise the matter will be decided in due process of law. Hence, this NOTICE,

// BY ORDER OF THE COURT //
Sd/- J. GOVARDHAN REDDY, K.SNIGDHA, Advocates
#104, Monte-Cristo Apts, Vayupuri, Sainikpuri, Secunderabad -500094.

హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
O/o. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హయత్ నగర్ సర్కిల్-3, MRO ఆఫీస్ ప్రక్కన, సరూర్ నగర్, హైదరాబాద్. ఇ-మెయిల్: eec3.ghmc@gmail.com

కొటేషన్ ప్రకటన No. EE/HYTNR/LBNZ/2023-24 | కొటేషన్ ప్రకటన | తేది: 04-11-2023

పేర్కొనిన సంస్థలు/కాంట్రాక్టర్లు/ఎజెన్సీల నుండి సీల్ కొటేషన్లు కోరబడుతున్నవి. అవి 06-11-2023న లేదా ఆలోగా దిగువ సంతకందారునకు స్వీకరించబడతాయి. కొటేషన్ 06-11-2023న లేదా ఆలోగా మ॥ 3.00 గం.వరకు స్వీకరించబడుతుంది మరియు అదే సా॥ 4.00 గంటలకు తెరవబడుతుంది. ఇతర వివరాలను కార్యాలయ వేళలలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నుండి పొందవచ్చును.

క్ర.సం.	ఐటం వివరణ	Qty.	యూనిట్	మొత్తం
1.	అద్దె ప్రాతిపదికన మాత్రమే Ms టేబుల్ (2'x4') సరఫరా	1	ఒక్కొక్కటి	
2.	అద్దె ప్రాతిపదికన మాత్రమే ప్లాస్టిక్ మాల్టిడ్ కుర్చీల సరఫరా	1	ఒక్కొక్కటి	
3.	అద్దె ప్రాతిపదికన మాత్రమే సైజు (9'x8') కన్నుత్ పార్టన్ సైడ్ వాల్స్ సరఫరా	1	ఒక్కొక్కటి	
4.	అద్దె ప్రాతిపదికన మాత్రమే సైజు (18'x9') కార్పెట్ సరఫరా	1	ఒక్కొక్కటి	
5.	అద్దె ప్రాతిపదికన మాత్రమే 200 లీటర్ల ప్లాస్టిక్ డ్రమ్ సరఫరా	1	ఒక్కొక్కటి	
6.	అద్దె ప్రాతిపదికన మాత్రమే ప్లాస్టిక్ కూల్ వాటర్ కేన్స్ సరఫరా	1	ఒక్కొక్కటి	
7.	అద్దె ప్రాతిపదికన మాత్రమే సైజు (36'x18') టెంట్ సరఫరా	1	ఒక్కొక్కటి	
8.	అద్దె ప్రాతిపదికన మాత్రమే సైజు (36'x12') టెంట్ సరఫరా	1	ఒక్కొక్కటి	
9.	అద్దె ప్రాతిపదికన మాత్రమే సైజు (24'x12') టెంట్ సరఫరా	1	ఒక్కొక్కటి	
10.	కమ్యూనబుల్స్ కలుపుకుని ప్రస్తుతమున్న టాయిలెట్టు క్లియరింగ్ మరియు మరమ్మతులు	1	ఒక్కొక్కటి	
11.	డిస్పోజల్ డ్రింకింగ్ వాటర్ గ్లాసుల సరఫరా మరియు బట్వాడా	1	బండిల్(100)సెం.టు	
12.	ప్లెక్సీల సరఫరా మరియు బట్వాడా మరియు అమర్చుట	1	చ.అ.	
13.	20 లీటర్ల సామర్థ్యంగల ప్లాస్టిక్ బకెట్ల సరఫరా మరియు బట్వాడా	1	ఒక్కొక్కటి	
14.	ప్లాస్టిక్ మగ్ సరఫరా మరియు బట్వాడా	1	ఒక్కొక్కటి	
15.	అద్దె ప్రాతిపదికన మాత్రమే గ్రీన్ మ్యాట్ సరఫరా	1	చ.అ.	
16.	డ్రైవర్ బేటా మరియు క్లీనర్ బేటా మరియు ఇంధన వ్యాగ్రీలు కలుపుకుని మ్లైటీరియల్స్ (6 నుండి 12 టన్నుల సామర్థ్యం) రవాణా కొరకు గూడ్స్ వాహనాల ట్రాక్టర్స్ నియోగించుట	1	ఒక్కొక్కటి	
17.	సైజు (2'x4') టేబుల్ క్లాత్	1	ఒక్కొక్కటి	
18.	టేబుల్ ఫ్రిల్ (2'x4')	1	ఒక్కొక్కటి	
19.	స్టిక్కర్స్ మల్టీకలర్	1	అంగుళం ఒక్కటికి	
20.	వైట్ టెన్ (12'x6')	1	ఒక్కొక్కటి	
21.	ఐరన్ పోల్స్‌తో వైట్ టెన్	1	చ.అ.	
22.	పోడియం/పండల్ 12'x12' నిర్మాణాలు	1	రోజుకు	

నిబంధనలు: 1. కొటేషన్లు 06-11-2023న లేదా ఆలోగా మ॥ 3.00 గం.వరకు స్వీకరించబడతాయి మరియు అవి అదేరోజున O/o. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్-3, హయత్ నగర్, GHMCలో సా॥ 4.00 గంటలకు తెరవబడతాయి. 2. ఎటువంటి కారణం తెలియజేయకుండా కొటేషన్లు రద్దుచేయు హక్కును ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హయత్ నగర్‌వారు కలిగి ఉన్నారు. సంబంధిత అధికారి వివరాలు: శ్రీ రమేష్ బాబు.K., ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హయత్ నగర్ సర్కిల్-3, GHMC, హైదరాబాద్.

DIPR RO.No. 8243-PP/CL/ADVT/1/2023-24, Dt: 04-11-2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హయత్ నగర్ సర్కిల్-3, GHMC.